# కథ




—సరస్వతి

"నమస్తే మేడం! మీరు కాచిగూడాదాకానా వచ్చేది?" అడిగాడు ఏ.సి. టిటిఇయి.

"నమస్తే! ఔనండి" చెప్పాను. కాని మొహమైనా చూడలేక పోయాను. మా ఆయన జాబ్‌లో ఉన్నప్పుడు, ఈ రూట్‌లో ఎన్నో సార్లు వెళ్లేవాళ్లం. గుర్తుపట్టి టిటిఇయి విష్ చేశాడు.

బెడ్ రోల్ సర్దుకొని నడుం వాల్చాను. ట్రెయిన్ బయలు దేరింది. కన్నులకడ్డంగా చేయి పెట్టుకొని కొలకులలోని కన్నీటిని దాచు కున్నాను. ఆలోచనలు గతంలోకి జారుకున్నాయి. పట్టాల మీద రైలు వేగంగా.

000

"శైలూ రెడీనా! మనం హైద్రాబాద్ వెళ్తున్నాం. మా ఇంటికి వెళ్లిన తర్వాత నేను ఆఫీస్ కెళ్తాను. రేపు రాత్రికీ నేను తిరుగు ప్రయాణం. నువ్వు మీ అమ్మ దగ్గరికి వెళ్లి నాలుగు రోజులు ఉండి వద్దువు గాని." ఒక్క రోజుకైనా నన్ను వదిలివెళ్లే అలవాటే లేదు ఆయనకి.

పుట్టినిల్లు, అత్తవారిల్లు కూడా హైదరాబాద్‌లోనే మాకు. ప్రభుత్వో ద్యోగంలో ట్రాన్స్‌ఫర్‌ల వల్ల ఆరుగంటల ప్రయాణదూరంలో ఉన్న ఓ ఊరికి పోస్టింగ్ వచ్చింది.

శంకర్‌కీ, నాకూ పెళ్లయి ఆరేళ్ల య్యింది. ఇంకా పిల్లలు మాత్రం కలగలేదు. ఇద్దరం తిరగని ఊరు లేదు, చూడని డాక్టర్లు లేరు. అందరూ "టైం పడుతుంది గానీ ఏ లోపం లేదు" అనేవాళ్లే. ఆ విషయంగా మనస్సులో అసంతృప్తి ఉన్నా, బయటికి అనేవాడు కాదు శంకర్. తనవాళ్ల దగ్గర కూడా నన్ను వెనకేసుకునే వచ్చే వాడు.

మరుదులు, ఆడపడుచులు, అత్తమామల ఆరళ్లు అసలే లేవు. టోటల్‌గా చూస్తే చక్కని సంసారం మాది. వారి ఆఫీస్‌లో కూడా మాకు 'బెస్ట్ కపుల్' అని, 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' అని పేరుండేది. నిజాయితికి మారుపేరుగా ఆయనను చెప్పుకొనేవారు కొలీగ్స్.

ఆయనకు ఇంట్లో చిన్న చిన్న సరదాలు తప్ప పెద్ద అత్యాశలు, చెడ్డ అలవాట్లూ ఏమీ లేవు. గిల్లికజ్జాలు, అలుగుళ్లు, బతిమాలాడం వంటివి మా ఫ్యామిలీ లైఫ్‌లోని చిటపటలే.

చిన్నప్పటి నుంచి కష్టపడి చదివి పైకొచ్చిన వ్యక్తిత్వం శంకర్‌ది. వాళ్లది అంతగా కలిగిన కుటుంబం కాదు. మేము మాత్రం ఆర్థికంగా మేలే!

నేను మా పేరెంట్స్‌కి ఒక్కతినే కూతురిని. కట్టుబాట్లలోనే పెంచారు గానీ గారం కూడా ఎక్కువే! మొండితనం పాలు కొద్దిగా ఎక్కువే ఉండేది.

మా అత్తమామలు సంవత్స రానికో నాలుగుసార్లు వచ్చి ఓ వారం-పది రోజులు ఉండి వెళ్తుండేవాళ్లు. మా నాన్న అనారోగ్యం కారణంగా మా వాళ్లు ఎక్కువగా వచ్చేవాళ్లు కాదు. సరదా సరదాగా ఆరు సంవత్సరాలు గడిచిపోయాయి.

000

కాలం అన్ని వేళలా ఒకటేలా ఉండదు కదా! ఉద్యోగంలో ఆయన బాధ్యతలు పెరిగాయి. ఆయన సక్సెస్ చాలామందికి కంటగింపుగా మారింది. శంకర్ ముక్కు సూటిగా పోయే తత్త్వం, ఇబ్బందులని సృష్టించడం మొదలుపెట్టింది. నిజాయితీ ఇతరు లకు ఆటంకంగా పరిణమించింది.

జాబ్‌లో టెన్షన్లు పెరిగి, శంకర్ ఇరిటేట్ అవుతుండేవాడు ఒక్కొక్కసారి. ఆ సమయంలో తను, నా నుండి ఆసరాను ఎదురు చూసేవాడు. నేను ఎన్నోసార్లు మోరల్ సపోర్ట్ ఇచ్చేదాన్ని.

నేను ఆ సమయంలోనే ఓ స్త్రీవైద్యురాలు, నాకు ప్రెగ్నెన్సీ కోసం ఇచ్చిన హార్మోనుల మందులు వాడుతుండేదాన్ని. వాటి ప్రభావంతో నాకు మూడ్ పాడవుతూ ఉండేది. అన్ని ఒకటేసారి వచ్చిపడ్డాయి. ప్రతికూలకాలంలో ఇలాగే ఉంటుందంటారు, ఇదేనేమో!

లైఫ్ మొనాటనస్‌గా అనిపించేది. మార్పు కోరుకుంది మనస్సు, శరీరం విశ్రాంతి కావాలంది. అనారోగ్యం చేసింది కూడా. ఆయనే అన్నీ అయ్యి చూసుకొన్నాడు. వాళ్ల వాళ్లని, మా వాళ్లని, ఎవరినీ పిలిపించ కుండా తానే వైద్యం చేయించాడు.

కొంత తేరుకున్నాక పుట్టింటికి వెడతానని చెప్పాను. ఒక నెల రోజులు ఉండి వస్తానన్నాను. వెళ్లడం వరకూ అంగీకరించాడు శంకర్ కాని పది-పదిహేను రోజులలో వచ్చేయమని మాత్రం కోరాడు. నాకూ పంతం వచ్చింది. నెల రోజులకే వస్తానని కచ్చితంగా చెప్పేశాను.

"నీ ఇష్టం వచ్చినట్లు చేయ్! ఇష్టం వచ్చినప్పుడు వెళ్లు, ఇష్టం వచ్చినప్పుడు రా" అని విసుగ్గా చెప్పేశాడు శంకర్.

ఆ రోజు రాత్రే పుట్టింటికి బయలుదేరాను.

శంకర్, నేనూ కొన్నాళ్లు ఫోన్లు కూడా చేసుకోలేదు. అదివరలో ఫోన్లు చేస్తే కూడా బెంగగా ఫీలయ్యేవాళ్లం. వారం ఉందామని వచ్చినదాన్ని కాస్తా, మూడు-నాలుగు రోజులకే శంకర్ దగ్గరికి వెళ్లిపోయేదాన్ని. అందుకే ఈ సారి ఫోన్లు కూడా వెంటనే చేసుకో లేదు. తనే పది రోజుల తర్వాత చేశాడు. వచ్చేయమన్నాడు. తర్వాత వస్తానని చెప్పానేను. తనే మూడు-నాలుగు సార్లు త్వరగా వచ్చేయమని ఫోన్లు చేసేవాడు. అనారోగ్యంగా ఉందని, కొద్దిరోజుల తర్వాత వస్తానని చెప్పాను నేను.

000

మా వాళ్లకి విషయం అనుమానస్పదంగా తోచింది. వాళ్లు ఆరా తీశారు. మొండిగా సమాధానం చెప్పేదాన్ని. వెళ్లిపొమ్మన్నాడని చెప్పాను. 'రాకపోతే అక్కడే ఉండు' అన్నాడని చెప్పడంతో, మా పేరెంట్స్ హర్ట్ అయ్యారు. అల్లుడే సౌమ్యుడని భావించేవాళ్లకి,

నేను కోపంతో శంకర్ నన్ను తిట్టేవాడని, కొట్టేవాడని కూడా ఫిర్యాదు చేశాను. మందుల ప్రభావం మనస్సు నిలకడ లేకుండా చేసింది.

మా వాళ్లు "నువ్వు వెళ్లద్దు. ఇక్కడే ఉండు. ఏమి చేస్తాడో చూద్దాం" అన్నారు. అండ దొరకడంతో ఉండిపోయాను.

ఇంకొంతమంది బంధువులు నాకే మద్దతు పలికారు. జాలి చూపారు. 'అలాంటివాడా? మాకెందుకు ముందే చెప్పలేదు?' అన్నారు కొందరు.

'ఎలా భరించావమ్మా ఇన్నాళ్లూ? మేము అందరమూ నీ వెంట ఉన్నాము. నీకేం భయం లేదు' అన్నారు ఇంకొందరు.

'నీకేం గతి లేదా? అతని మీద గృహహింస కింద కేసు వేయి. మాకు తెలిసిన లాయరుని మాట్లాడుతాను' అన్నాడు ఒక దగ్గర బంధువు.

'పిచ్చిదానివి. నీకేం తెలీదు. బావిలో కప్పలా ఉంటే ఈ రోజుల్లో బతకలేం. ఇప్పుడైనా బయటపడ్డావు. లేకపోతే మాకు దక్కేదానివి కాదేమో!' బేలపడ్డారు పేరెంట్స్.

నిజమే కామోసు అనుకొన్నాను. ఆలోచించుకునే మానసికస్థితి లేదు అప్పుడు నాకు. అయినా చెప్పుతున్నది మా వాళ్లు. నా శ్రేయోభిలాషులు. తప్పేందుకు చెబుతారు అనిపించింది. నమ్మాను వాళ్లని. కాకపోతే వేరే ఏం చేయగలను? అనిపించింది.

'పిచ్చిదానివి. నీకేం తెలీదు. బావిలో కప్పలా ఉంటే ఈ రోజుల్లో బతకలేం. ఇప్పుడైనా బయటపడ్డావు. లేకపోతే మాకు దక్కేదానివి కాదేమో!' బేలపడ్డారు పేరెంట్స్. నిజమే కామోసు అనుకొన్నాను. ఆలోచించుకునే మానసికస్థితి లేదు అప్పుడు నాకు. అయినా చెప్పుతున్నది మా వాళ్లు. నా శ్రేయోభిలాషులు. తప్పేందుకు చెబుతారు అనిపించింది. నమ్మాను వాళ్లని. కాకపోతే వేరే ఏం చేయగలను?అనిపించింది.

చివరికి లాయరుని కలిసి కేసుపెట్టాం. పోలీసులు వెళ్లి అరెస్టు చేశారు. మా వాళ్లు నన్ను నావన్నీ తెచ్చుకోమన్నారు. అలాగే చేశాను. నాకు పూర్తిగా తెలియడం లేదు జరుగుతున్నదేమిటో. గ్రహస్థితి అన్నారు కొందరు. నరఘోష అన్నారింకొందరు. "అదేం కాదు. అతను శాడిస్టు, అతనికి తగిన శాస్తి" అన్నారింకొందరు. అన్నీ వింటున్నాను.

అత్తమామల మీదనూ కేసు రాయించారు. వాళ్లందరూ షాక్ అయిపో యినారట. మధ్యవర్తుల ద్వారా తెలిసింది. ఆయన అయితే అనేకప్రయత్నాలు చేశారు. చాలామందితో ఫోన్లో చెప్పించారు. నేను కనీసం శంకర్‌తో ఫోన్లో కూడా మాట్లాడలేదు. ఇక మా ఇంటికే వచ్చేశాడు శంకర్. అదీ మూడు సార్లు. నన్ను కలువనీయలేదు మా వాళ్లు.

"నీకేం తెలీదు. కేసుంది ఇప్పుడు. నువ్వు ఏదైనా తెలీకుండా మాట్లాడితే మొదటికే ప్రమాదం" అని భయపెట్టారు.

కాంటాక్టు చేద్దామని ప్రయత్నించినవారందరితో అతను చాలా హింసించేవాడు అని చెప్పమన్నారు. కాకపోతే కేసు ఎందుకు పెట్టారం టారని చెప్పారు. ఒకసారి వచ్చినప్పుడు కిటికీ లోంచి చూశానాయన్ను. చిక్కి సగమైపోయాడు. ఒక్కసారి మనస్సు చివుక్కుమంది. ఎంతో ఏడ్చేశాను ఆ రోజు. ఎలా ఉండేవాళ్లం? ఇప్పుడు ఏ స్థితికి వచ్చాం? ఆలోచించుకొంటేనే కడుపు దేవుకు పోతోంది.

000

వారాలూ, నెలలూ గడిచిపోతున్నాయి. డైవోర్సుకి, భరణానికి ఇంకో రెండు కోర్టులలో కేసులు వేయించారు మా పెద్దలు. నాకు అంతా యాంత్రికమైపోయింది. ఇక నా ప్రమేయం లేకుండానే అన్నీ జరిగిపోతున్నాయి. మా బంధువులాయనే ఇదంతా చూస్తున్నాడు, మా డాడీ అనారోగ్యం వల్ల.

వాయిదాలకి వెళ్లేప్పుడు, గుండె బిగపట్టుకొని వెళ్లాల్సివస్తోంది. అందాకా సపోర్టుగా ముం దుకు తోసినవాళ్లందరూ కేసనగానే కనపడ్డమే మానేశారు. "మేమున్నాం నీకేం భయం లేదు" అన్న వాళ్లు, ఇంటి దరిదాపుల్లోకి కూడా వచ్చిన పాపాన పోలేదు. ఇంకొందరైతే, "శైలూ సంగతి తెల్సిందే గదా! మొండిపిల్ల. చేజేతులా కాపురం నాశనం చేశావు" అని వెనుకగా మాట్లాడటం మొదలుపెట్టారు.

చాలమంది తమ పిల్లల పెళ్లిళ్లపై నా జీవితం, విడాకులు ప్రభావం చూపుతాయని రాకపోకలు మానేశారు. పిలుపులు తగ్గిపోయాయి. నాకూ ఎక్కడికీ వెళ్లబుద్ధి కాలేదు. నా తల్లిదండ్రుల బాధ చూస్తూనే ఉన్నా, ఏమీ చేయలేకపోతున్నాను. తప్పు అనిపించేది. ఏది ఏమైనప్పటికీ, 'ఇప్పుడేం చేయాలి?' అన్న ప్రశ్నకు సమాధానం దొరక్క అయిపోయింది. వెనకడుగు వేస్తే? కేసు వెనక్కి తీసుకొంటే?

అప్పుడు శంకర్ వాళ్లే మా మీద పరువు నష్టం దావా వేస్తారని అంటారు మా వాళ్లు. "నువ్వే కోరుకుంటున్నావే గానీ అతని తరపు వాళ్ల స్పందన లేదు" అన్నారు. అతని నుండి ప్రయత్నాలు జరిగినప్పుడు పొసగనీయక, ఇక నాతో ఇలా అంటున్నారు. భార్యాభర్తల విషయంలో జోక్యాన్ని కోరుకున్నందుకు, నన్ను నేనే నిందించుకోవాలి. పరిస్థితి చేజారిపోయిందని మాత్రం అర్థమైంది.

000

వాయిదాలు పడుకుంటూ కేసు నడిచింది. ప్రతి చోటా మాకు చుక్కెదురే. విడాకులిప్పించేద్దామని కేసు పెట్టించారు గానీ, మా వైపు బలం లేదు. శంకర్ వాళ్లు మా వాదాల్ని సులభంగానే తప్పని రుజువు చేశారు. కేసు నిలవలేదు, కొట్టేశారు.

వాళ్ల వాళ్లు, "ఇంత జరిగాక ఇక ఆమెతో ఎలా ఉంటావురా?" అని శంకర్‌ని ప్రశ్నించారుట. రేపు మా వాళ్లు ఇంకెంతకైనా తెగిస్తారని వాళ్ల భయమని తెలిసింది.

నిజమే అనిపించింది. నాకు. ఇక ఎవరు నమ్ముతారు? ఒక రకంగా వాళ్లని ఎంతో క్షోభకి గురిచేశాం. మేమూ ఎంతో బాధపడ్డాం. సుఖశాంతులు కరవైనాయి. పరువుమర్యాదలు మంట కలిసిపోయాయి. గోటితో పోయేదానికి గొడ్డలి వాడాము అనిపించింది. మనస్సుకు పట్టిన మాయ మబ్బు తెరలుగా విడిపోయినా, వెలుగు రాని జీవితం నాది.

ఒక రోజు శంకరే మా ఇంటికి వచ్చాడు. మా తల్లిదండ్రులు మంచిగానే రిసీవ్ చేసుకొన్నారు. 'శైలూని నాతో పంప' మని అడిగాడు. భయంగా చూస్తున్న మా వాళ్లకి తనే ధైర్యం చెప్పాడు. "తప్పులు అందరూ చేస్తారు. తెలుసుకొని దిద్దుకొనేవారే ముందుకు పోతా"రని చెప్పాడు.

కొంతసేపు మాటల తర్వాత, అందరూ అంగీకరించారు. శంకర్ వాళ్ల తరపున పెద్దలకి తానే సర్దిచెప్పుకొన్నాడు. వాళ్లూ అంగీకరించారు, చివరికి. మేమిద్దరమూ సుఖంగా ఉండటమే వాళ్లకి కావలసిందని చెప్పారు.

000

ఒక మంచి రోజున నన్ను తీసుకొని వచ్చాడు శంకర్. అంత తొందరగా మాటలు కూడా కదిలేవి కావు. అటు ఉద్యోగంలోనూ, ఇంట్లోనూ తనే సర్దుబాటు ధోరణి చూపిస్తుండేవాడు. నాకు



కొద్దిగా ఇబ్బందిగానే ఉన్నా, పనుల్లో పడి మామూలుగా అయ్యేందుకు ప్రయత్నిస్తుండేదాన్ని. మనస్సు మూలల్లో మాత్రం కొద్దిగా అపరాధ భావం ఉండేది. మరిచిపోవడమే మంచిదని నిర్ణయించుకొన్నాను. ఇకనైనా మంచి జీవితం పంచుకోవడానికి ఇద్దరం సన్నద్ధుల మయ్యాం.

ఏదైనా వ్యాపకం పెట్టుకోవాలని, దగ్గరలోని ఓ స్కూల్లో టీచర్‌గా చేరాను. పిల్లతో కొంత కాలక్షేపంగా ఉండేది. అటూ ఇటూ వైపుల వాళ్లెవరూ కొన్నాళ్లు రాలేదు. బహుశా మేము ఏకాంతంగా ఉంటే దగ్గరవుతామనే భావనతో నేమో-అని సరిపెట్టుకొన్నాం.

ఉద్యోగనిమిత్తం ఏ ఊరికి వెళ్లినా నన్ను తీసుకెళ్లేవాడు శంకర్. ఒంటరితనం మంచిది కాదని అతని ఉద్దేశ్యం కావచ్చు. మాకు మంచి జరగాలని ఎన్నో గుళ్లు తిరిగాము.

మొదట్లో రోజులు భారంగా గడిచేవి. రాను రాను పాత జీవితం మా మధ్యకి తిరిగి వచ్చేసింది. అంతా కలిసి మూడు-నాలుగు నెలలయ్యింది నేను తిరిగివచ్చి. ఒకసారి వాళ్ల తల్లిదండ్రులు వచ్చి రెండు రోజులుండి వెళ్లి పోయారు. తర్వాత మా వాళ్లు వచ్చారు. తృప్తిగా చూసుకొని, మూడు రోజులు ఉండి, వెళ్లిపోయారు వాళ్లూను. రోజులు తిరిగి మామూలు అవుతున్నాయి.

ఒకసారి ఆయన అర్జెంటుగా దగ్గరలోని ఊరికి, ఆఫీస్ పని మీద వెళ్లాల్సివచ్చింది. ఒక్క రోజులోనే వచ్చేస్తానన్నారు. అక్కడ వనసతి సమస్య వల్ల నేను వెళ్లలేదు.

000

ఆ ఊళ్లో దిగుతూనే ఫోన్ చేశారు. సాయంత్రం తిరిగి వచ్చేస్తానని చెప్పారు. స్కూలుకి వెళ్లాను. అన్యమనస్కంగానే ఉంది రోజంతా. ఆయన వస్తూనే ఊరు మారాలి అని కూడా అనుకొన్నాము. ప్రయత్నాలు కూడా చేశారాయన. పై ఆఫీసర్లు అంగీకరించారని కూడా చెప్పారు.

సాయంత్రం ఫోన్ వచ్చింది. షాక్ అయ్యాను. త్వరగా ట్రెయిన్ అందుకోవాలనే హడావుడిలో శంకర్ వస్తుంటే, రోడ్డు మీదనే యాక్సిడెంట్ అయ్యిందట. తలకి బాగా దెబ్బలు తగిలాయని, స్పృహ కూడా కోల్పోయాడని చెప్పాడు ఆయన కొలీగ్.

కాళ్లూ, చేతులూ ఆడలేదు. మెదడు మొద్దుబారి పోయింది. స్కూల్లో తోటి టీచర్ వాళ్ల పెద్దబ్బాయికి సాయం తీసుకొని, ఆ ఊరికి బయలుదేరాను. ఎన్నో ఆలోచనలు.

ఆ ఊర్లో దిగి ఆయన్ను చేర్పించిన ఆస్పత్రికి చేరుకున్నాను. ముందు కూర్చోమని, నిర్లిప్తంగా చెప్పారు... ఆయన ఇక లేరని!

మిన్ను విరిగి మీద పడినట్లయ్యింది. సునామీ నా మీదనే వెళ్లినట్లయ్యింది. నమ్మలేదు. ఊరడించిన డాక్టర్లు, ఆయన కొలీగ్స్, శంకర్‌ని చూపించారు. నిశ్చింతగా నిద్రపోతున్నట్లున్నాడు. మీద పడి ఏడ్చేశాను.

000

పోలీస్‌లు వచ్చారుట, మెడికో-లీగల్ కేసవడంతో.. ఆయన స్టేట్‌మెంట్ రికార్డు చేసుకొన్నారుట.

వాళ్లు చెబుతుంటే ఆయన స్టేట్ మెంటుగా చెప్పిన 'చివరి కోరిక' విని గుండెలు పిండినట్లయ్యింది నాకు. ఆక్సిడెంట్ వివరాలు చెప్పిన తర్వాత, "నా భార్య శైలజకు నా తదనంతరం నా ఉద్యోగం ఇవ్వవలసింది. ఆమె తల్లిదండ్రులకు దగ్గరగా పోస్టింగ్ ఇవ్వాలని నాపై అధికారులకు మనవి. దయతో అంగీకరించవమని ప్రార్థన. అలాగే నా తల్లిదండ్రులకు మనవి. శైలజను కూతురుగా భావించి ఆమెకు మళ్లీ పెళ్లి చేయండి. ఇదే నా చివరి కోరిక."

ఇది నిజంగా నాకు భరించరాని మంచితనం. ఇలాంటి వ్యక్తినా నేను అపార్థం చేసుకొంది? దేవుడు మంచివాళ్లనే త్వరగా తీసికెళ్లి పోతాడంటారు. నిజమే అది. నాకు దుఃఖం ఆగడం లేదు. ఎంత ఏడ్చినా ప్రయోజనం ఏముంది? మేము ఆయన మంచితనం ముందు ఓడిపోయామని అనిపిస్తోంది.

**నిజంగా నాకు భరించరాని మంచితనం. ఇలాంటి వ్యక్తినా నేను అపార్థం చేసుకొంది? దేవుడు మంచివాళ్లనే త్వరగా తీసికెళ్లి పోతాడంటారు. నిజమే అది. నాకు దుఃఖం ఆగడం లేదు. ఎంత ఏడ్చినా ప్రయోజనం ఏముంది? మేము ఆయన మంచితనం ముందు ఓడిపోయామని అనిపిస్తోంది.**

మేము వాళ్లకు చేసిందేమిటి? ఉద్యోగంలో మచ్చ లేకుండా వెలిగిన శంకర్‌ని అవమానంతో క్రుంగిపోయేట్లు చేశాము. నలుగురిలో తల దించుకొనేట్లు చేశాము. వృద్ధులైన శంకర్ తల్లిదండ్రులని పోలీస్ స్టేషన్‌లకీ, కోర్టులకీ తిప్పాము. జీవిత చరమాంకంలో క్షోభ పెట్టాము. శంకర్‌ని ఒక రోజు జైలుకి కూడా పంపాము. ఎన్నటికీ విడిచి ఉండలేని అతన్ని వదిలించుకొనేందుకు, విడాకుల కోసం పాకులాడాను. కేవలం భరణం వస్తే చాలనుకున్నాను.

000

ఒకరి సలహా, అనుభవం వర్తించకపోవచ్చు. సమస్య మనదైనపుడు నిదానంగా కూర్చుని పరిష్కరించుకోలేకపోయాను. ఆవేశానికి లొంగిపోయి, కాపురాలు కూల్చుకొనేవారందరికీ ఇది ఒక కనువిప్పు అనిపించింది.


అతని ఉద్యోగం పోగొడదామని సాగిన మా వాళ్ల ప్రయత్నాలు, నాకు ఉద్యోగం రావాలన్న అతని కోరిక ముందు తల దించుకొన్నాయి. అతని మంచితనం మాత్రమే ఇప్పుడు గుర్తుకు వస్తుంది. అందుకే ప్రతికూలపరిస్థితులలో నెమ్మదించాలంటారు.

# జాక్సన్ జీవితంలోకి...

ఒక వీక్షణం

తనను గురించి ఎన్ని రకాల వ్యతిరేకవిషయాలనూ, అసహ్యించుకోదగిన సంగతులనూ చెప్పుకున్నప్పటికీ, మైకేల్ జాక్సన్ పేరు సంపాదించుకోగలిగాడు. సంగీతంలో కొత్త పద్ధతులను సృష్టించకపోయినా, సరి కొత్త సంగీతాన్ని జనానికి అందించలేదు. ''అయినా అతని ఆగమనంతో సంగీతస్వరూపం మారిపోయింది. సంగీతానికి తగ్గ వీడియోను అందించే విధానం సంపూర్ణంగా రూపాంతరం పొందింది'' అంటారు రచయిత కస్తూరి మురళీకృష్ణ. అదే మైకేల్ జాక్సన్ ఘనత!

ఈ పుస్తకంలోని ప్రతి అధ్యాయం ప్రారంభంలోనూ, రచయిత, జాక్సన్ పాడిన గీతాలను ఉదహరించటం, వాటి అర్థాలను సైతం రాయటం సందర్భోచితం. ఐదారేళ్ల వయసులోనే పాడటం, వాద్యాలు వాయించటం ప్రారంభించిన జాక్సన్, క్రమంగా పూర్తి స్థాయి గానానికి చేరుకున్నాడు. పాటలు రాయటం, సంగీతం బాణీలు కూర్చటం కూడా ప్రారంభించి, వాటిలోనూ నిష్ణాతుడయ్యాడు. క్విన్సీ జోన్స్‌తో పరిచయంతో, జాక్సన్, 'కింగ్ ఆఫ్ పాప్' అయ్యాడు. 'ఆఫ్ ది వాల్' ఆల్బంతో జాక్సన్ ప్రతిష్ఠ పెరిగింది. ఆ దెబ్బతో పాప్ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేకస్థానాన్ని స్థిరం చేసుకున్నాడు జాక్సన్.




రచన: కస్తూరి మురళీకృష్ణ.
పేజీలు: 143. వెల: రు. 60.00.
ప్రతులకు: పాలపిట్ట బుక్స్,
16 11 20/1/1, 403,
విజయసాయి రెసిడెన్సీ,
సలీమ్ నగర్, మలక్ పేట,
హైదరాబాద్ 500 036.

తరువాత విడుదలైన 'థ్రిల్లర్' ఆల్బంలోని నాలుగు పాటలు జాక్సన్ స్వయంగా రాసినవే. పాత పద్ధతిలో ముందు పాట రాసి, తరువాత సంగీతం కూరుస్తాడు. పాటలను డిక్టేట్ చేయటం, తరువాత కేవలం జ్ఞాపకశక్తితో వాటిని ఎక్కడైనా పాడగలగటం జాక్సన్ ప్రత్యేకత. ''బిల్లీ జీన్'' అనే అభిమాని కథను ఈ సందర్భంలో ఉటంకించటం ఎంతో చక్కగా వుంది. ఏ రంగంలోని కళాకారుడైనా సరే, అభిమానం తారస్థాయిని చేరుకున్నప్పుడు, అది ఎన్ని రకాలుగా వెర్రి తలలు వేస్తుందో ఈ అభిమాని ఉదంతం తెలియజేస్తుంది. ఈ ఆల్బమ్‌లోని అన్ని పాటలూ హిట్లే కావాలనే పట్టుదలతో రూపొందించాడు జాక్సన్. ఫలితమూ అలాగే అతనికి దక్కింది. ''థ్రిల్లర్ ఆల్బంతో మైకెల్ జాక్సన్ జీవితంలో అత్యుత్తమ దశ ఆరంభమైంది'' అనే ఒక్క వాక్యంతో అంతా కళ్లకు కట్టించారు రచయిత.

ఇక్కడ చెప్పుకోదగిన మరో సంగతి, మైకేల్ జాక్సన్ నల్లవాడని, అతని పాటలను ప్రసారం చేయటానికి తిరస్కరించిన ఎం టీవీ, ఆ తరువాతి కాలంలో, అదే మైకేల్ జాక్సన్ పాటలను ప్రసారం చేయటం వల్లనే పురోగతి బాటలో నడవటం! అందుకనే జాక్సన్ మరణవార్త తెలియగానే, ఆ చానల్ వారు, మిగతా కార్యక్రమాలన్నిటినీ ఆపేసి, జాక్సన్ పాటలనే ప్రసారం చేశారు. ఆ విధంగా తమ కృతజ్ఞతను చాటుకున్నారు.

బిల్లీ జీన్ గీతానికి తన నడకను 'మూన్ వాక్' పేరిట జత చేసిన మైకేల్ జాక్సన్, ఆ విధంగా కూడా జనాన్ని విభ్రాంతిలో ముంచేయగలిగాడు. ఈ నృత్యశైలితో మరింత ముందుకు పోయిన జాక్సన్, మరో చరిత్ర సృష్టించగలిగాడు. ''ప్రపంచానికి 'మూన్ వాక్' వెర్రి పట్టుకుంది'' (పేజీ 42) అంటారు రచయిత. అభిమానం అనేది ఎలా వుంటుందో రచయిత మాటల్లోనే చూద్దాం... ''ఒక ఉత్తుంగతరంగ శృంగంపై నిలిచినవాడిలా ఒక్కసారిగా పైకెగిరాడు మైకెల్ జాక్సన్. అతడి ముక్కు బాగా లేదన్నవారు, నల్లరంగు అన్నవారు, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మైకెల్ తమ వైపు చూస్తేనే జన్మ ధన్యమైనట్లు భావించటం ఆరంభించారు. ప్రపంచవ్యాప్తంగా జరిపిన ఓ సర్వేలో, ప్రపంచంలో 90 శాతం ప్రజలకు మైకెల్ జాక్సన్ తెలుసని తేలింది'' (పేజీ 41).

ఇట్లా రకరకాలుగా పాటలు పాడుతూ, 'బ్యాడ్, డేంజరస్, ఇన్విసిబుల్' వంటి ఎన్నో ఆల్బమ్‌లతో తన పేరు దిగంతాల వరకూ వ్యాపింపజేసిన మైకేల్ జాక్సన్‌ను కూడా వదంతులూ, వివాదాలూ, ఆరోపణలూ, గట్రా వదిలిపెట్టలేదు. కుట్రలూ, కుతంత్రాలూ జరిగి కోర్టుల చుట్టూ తిరగవలసివచ్చింది. ఈ ఏడాది జూన్ 25న హఠాత్తుగా కుప్పకూలిపోయిన జాక్సన్ గళం శాశ్వతంగా మూగబోయింది.

ఒక కళాకారుని జీవితంలో ఏవేవి వుంటాయో వాటిని, సరళంగా, హృద్యంగా తన రచనతో రక్తి కట్టించారు, కస్తూరి మురళీకృష్ణ. ఒక రకంగా జాక్సన్ జీవితంలోకి తొంగి చూసినంత పని చేశారు. ఇలాంటి కళాకారుల జీవితచరిత్రలు మరిన్ని. రచయిత చేతిలో రూపు దిద్దుకోవాలి. ముఖచిత్రమూ, వెనుక అట్టా, లోపలి జాక్సన్ చిత్రాలూ అభిమానులు దాచుకోవలసినవి.

\- నీరజ

---

ఆరేళ్లు కాపురం చేసిన భర్తనే నేను అర్థం చేసుకోలేకపోతే, ఇక చుట్టపక్కాలని నిందించి ఏమి ప్రయోజనం? కాపురం నాది కదా!

భార్యాభర్తల మధ్యన ఇతరుల జోక్యం అవసరానికి మించి కోరకుంటేనే మంచిది. ఎవరెన్ని చెప్పినా విని ఆలోచించి నిర్ణయం తీసుకోవలసింది ఎవరికి వారే. అనుభవాలే పాఠాలు నేర్పుతాయి. కాని బంధాలూ, అనుబంధాలూ చితికిపోయేట్టు ప్రవర్తించడం, సాగదీయడం అవివేకం. కాలంలోలాగే మనుషుల్లోనూ మార్పులు సహజం. వేచి చూడడమూ అవసరమే!

విడిపోయి సాధించేదాని కంటే కలిసి ఉంటే కలిమి వుందని గుర్తించినా, నా జీవితంలో ఆలస్యం జరిగిపోయింది. దేవుణ్ని ప్రార్థించినప్పుడు ఆయన ఎన్నో దారులు చూపుతాడు. వాటిలో మంచిది ఎన్నుకోకపోతే తప్పు మనదే కదా! అనిపించింది. గడిచినదానికి వగచినా, లాభం ఏముంది?

000

కాచిగూడలో ట్రెయిన్ ఆగింది. కొత్తగా ఇక్కడ అపాయింట్ అయ్యింది. జాబ్‌లో జేరడానికి ఇప్పుడు వచ్చాను. ఆయన ఉద్యోగమే! రిసీవ్ చేసుకోడానికి అత్తమామలు స్టేషన్‌కు వచ్చారు.

ఆశ్చర్యంతో పాటు ఆనందం కలిగింది.

మా పేరెంట్సు కూడా వచ్చారు.

చెమర్చిన కళ్లను తుడుచుకొని వారికి నమస్కరించాను.